596) భూపాళం

ప॥ ఏమని విన్నవించేనే యిక దనతో నేను । సేమాన వచ్చెగా నన్ను జిత్తగింపు మనవే ॥

చ॥ మక్కువ దనపై నా మతి తలపోతలకు । చెక్కుపై నిడుకొన్న నాచెయ్యే సాక్షి ।
అక్కరతో విరహపు టసు రుసుములకును । ముక్కున బెట్టిన నా ముత్తెమే సాక్షి ॥

చ॥ తన్ను బాసి నిద్రలేక తగవేగించి నందుకు । కన్నుల నుండిన యట్టి కాటులే సాక్షి ।
వున్నతపు గోరికల నుమ్మగిలినందుకు । పన్నీటి చెమటల పయ్యదే సాక్షి ॥

చ॥ నిబ్బరపు బరపుపైనే బొరలాడినందుకు । గుబ్బల గంధపు బేంట్లగురుతు లే సాక్షి ।
పబ్బి యలమేల్మంగపతి శ్రీవేంకటేశుడు । అబ్బురాన నన్నుగూడే యానందమే సాక్షి ॥